# కొలువుదీరిన అమ్మవారు

- మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరణ
- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



పామిరెడ్డిపల్లిలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 15 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలు, మండపాల్లో వివిధ రూపాల్లో అమ్మవారు కొలువుదీరి ఘనంగా పూజలందుకున్నారు. ఈ నెల 15 నుంచి తొమ్మిది రోజుల పాటు అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చి పూజలందుకోనున్నారు. మొదటి రోజు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రామాటాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద బాల త్రిపుర సుందరిదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. అయ్యప్పస్వామి ఆలయంలో ఉదయం మండపారాధన, మూలవిరాట విశేష అభిషేకాలు, నవగ్రహ పూజ, పంచామృత కుంకుమార్చన, మహ నైవేద్యం, మహ మంగళహారతి తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. బాలా త్రిపుర సుందరిగా అమ్మవారు పూజలు అందుకున్నది. రామాలయం సమీపంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కన్యక పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్‌యాదవ్, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు నాగేశ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాఘణపురం మండలంలో..**

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 15 : మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అలయాలు, ప్రత్యేక ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారు కొలువుదీరి పూజలందుకున్నారు. నిర్వాహకులు దేవీన్నవరాత్రుల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.

**పెద్దమందడి మండలంలో..**

పెద్దమందడి, అక్టోబర్ 15 : దేవీనవరాత్రులను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో అమ్మవారు కొలువుదీరారు. ఆలయాల వద్ద, మండపాల్లో అమ్మవారు కొలువుదీరి మొదటి రోజు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. పామిరెడ్డిపల్లిలో అమ్మవారికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు.

**గోపాల్‌పేట మండలంలో..**

గోపాల్‌పేట, అక్టోబర్ 15 : దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాల్లో దుర్గామాత మండపాలను ఏర్పాటు చేశారు. రేవల్లి మండలంలోని తల్పునూర్‌లో శివాజీ యూత్ ఆధ్వర్యంలో వెంకటేశ్వస్వామి ఆలయం ఆవరణలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు కృష్ణయ్య, చైతన్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



తల్పునూర్ వేంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో పూజలు చేస్తున్న యువకులు

## అబ్దుల్ కలాంకు ఘన నివాళి



అబ్దుల్‌కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు

వనపర్తి టౌన్, అక్టోబర్ 15: మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు రాజారాంప్రకాశ్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎన్నో సేవలు చేశారన్నారు. కలాం నాలుగు దశాబ్దాలపాటు ఇస్రోలో పనిచేసి మిషన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి చెందారన్నారు. యువత, విద్యార్థులకు బాగా చదువుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారని గుర్తుచేశారు.. ఆయన ఆశయ సాధనలో నేటి యువత ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు గిరిరాజాచారి, నాయకంటి నరసింహశర్మ, గంధం నాగరాజు, యాదయ్య, నాగా ర్జునాచారి, బాలేమియా, లక్ష్మాచారి, నాగార్జునాచారి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

గోపాల్‌పేట, అక్టోబర్ 15 : మండల కేంద్రానికి చిలుక చిన్నమ్మ (70), చాకల్‌పల్లికి చెందిన మండ్ల నాగమ్మ(90) అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం బాధిత కుటుంబాలను బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు. పార్థివదేహాలపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కోదండం, కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు మనేష్‌బాబు, రాజేశ్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు శేషిరెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రయ్య, రాములు, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

## పెయింటింగ్ కార్మికుల నూతన కార్యవర్గం

పెబ్బేరు, అక్టోబర్ 15 : పెబ్బేరు పెయింటింగ్ కార్మికుల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటైంది. గౌరవ అధ్యక్షుడిగా గుమ్మడం శాంతన్న, అధ్యక్షుడిగా దేవరపల్లి విజయ్, ఉపాధ్యక్షుడిగా గంధం శివ, ప్రధాన కార్యదర్శిగా కేశపాగ నారాయణ, సహాయ కార్యదర్శిగా పరశురాం, కోశాధికారులుగా మహమూద్, రాజు, ప్రచార కార్యదర్శిగా రాజేశ్‌తోపాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## పేదలకు దుస్తుల పంపిణీ

పెబ్బేరు, అక్టోబర్ 15 : మండలంలోని రంగాపురంలో సామాజిక కార్యకర్త కృష్ణారెడ్డి ఆదివారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ప్రతి యేటా ఉగాది, దసరా పర్వదినాలకు దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే ఆయన 65 మందికి నూతన వస్త్రాలు అందజేసి ఉదారతను చాటుకున్నారు.

## పోలీసుల ముమ్మర తనిఖీలు

పెద్దమందడి, అక్టోబర్ 15 : మండలంలోని పామిరెడ్డిపల్లిలో పోలీసులు పలు కిరాణం దుకాణాల్లో ఆదివారం తనిఖీలు చేపట్టారు. గ్రామంలోని యాదగిరి కిరాణం దుకాణాల్లో తనిఖీలు చేసి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. కిరాణం యజమానిపై యాదగిరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అక్రమంగా మద్యం అమ్మితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## డబ్బులు సీజ్

గోపాల్‌పేట, అక్టోబర్ 15 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని బుద్దారం గండి వద్ద పోలీసులు చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. ఆయితే ఆదివారం రాత్రి పోలీసులు చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి వద్ద రశీదులు లేని నగదు దొరికినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. రేవల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన వెంకటయ్య హైదరాబాద్ నుంచి ట్రాలీ ఆటోలో గ్రామానికి వస్తుండగా, చెక్ పోస్టు వద్ద పోలీసులు అతడి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు . వాహనంలో రూ. 51,600 నగదును గుర్తించి డబ్బులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. స్వాధీనం చేసుకున్న డబ్బుల విషయమై విచారణ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# మంత్రికి బీఫాం ఇవ్వడంపై హర్షం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 15 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ పార్టీ తరఫున వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి బీఫాం ఇవ్వడంపై బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ అభ్యర్థులకు బీఫాంలను అందజేశారని, అందులో మొదటి జాబితాలోనే మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని వనపర్తి నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేస్తు బీఫాం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యమ సమయంలో బీఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలిచి ముఖ్యమంత్రి మన్ననలు పొంది గత ఎన్నికల్లో గెలిచి రాష్ట్ర క్యాబినేట్‌లో వ్యవసాయశాఖ మంత్రిగా కొనసాగుతున్నారన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వలసల జిల్లాకు పేరుండేదని, తెలంగాణ ఏర్పాటయ్యాక వలసలకు నిలయంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డిలకే దక్కుతుందన్నారు. ఖిల్లా మండలానికి కృష్ణా సాగునీరు తీసుకువచ్చి 25వేల ఎకరాలకు సాగునీరు అందించి బీడుభూములను సేద్యపు భూములుగా మార్చిన ఘతన మంత్రి నిరంజన్‌రెడ్డిదన్నారు. గిరిజనులకు, రైతులకు ఆరాధ్యదైవమన్నారు.

**నేడు గట్టుకాడిపల్లిలో పూజా కార్యక్రమాలు..**

వనపర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆదివారం మంత్రి నిరంజన్‌రెడ్డి సీఎం కేసీఆర్ చేతులమీదుగా బీఫాం అందుకున్నారని, మంత్రికి కలిసివచ్చిన ఆలయంగా పిలువబడే గట్టుకాడిపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మంత్రి పూజలు చేయ్యనున్నట్లు రాళ్లకృష్ణయ్య తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం ఆలయం వద్దకు రావాలని తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆంజనేయులుగౌడ్, బాల్‌రెడ్డి, బుచ్చిబాబుగౌడ్, భూమయ్య, రాంచంద్రయ్య, శంకర్ మన్నెం, మధు, ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.